వృత్తి విద్య.. ఉపాధికి బాట

- రామన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఒకేషనల్ కోర్సులు
- ఆరు రకాల కోర్సుల్లో 230 సీట్లు
- ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉండడంతో కోర్సులకు పెరుగుతున్న ఆదరణ


రామన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల

రామన్నపేట : ప్రభుత్వ కళాశాలల్లో ప్రవేశపెట్టిన వృత్తి విద్యా కోర్సులకు ఆదరణ పెరుగుతుంది. రామన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆరు రకాల వృత్తి విద్యా కోర్సులను ప్రవేశపెట్టారు. వృత్తి విద్యాకోర్సు పూర్తి చేసిన విద్యార్థులకు ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో ఉపాధి పొందేందుకు అవకాశాలు ఎక్కువగా ఉండడంతో ఈ కోర్సుల చేసేందుకు గ్రామీణ యువత మొగ్గు చూపుతున్నారు. సాంకేతిక నైపుణ్యం కలిగిన వృత్తిలో శిక్షణ ఇప్పించడంతో పాటు ఏటా జాబ్ మేళాలు నిర్వహిస్తుండడంతో విద్యార్థులు ఉపాధి పొందుతున్నారు.

ఆరు ఒకేషనల్ కోర్సులు..230 సీట్లు

రామన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, హెచ్ఈసీ జనరల్ కోర్సులతో పాటు ఆరు రకాల ఒకేషనల్ కోర్సులు ఉన్నాయి. మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్(ఎంఎల్‌టీ), కంప్యూటర్ సైన్స్(సీఎస్), ఎలక్ట్రికల్ టెక్నీషియన్(ఈటీ), మెకానికల్ ఇంజనీరింగ్(ఎంఈ), కమర్షియల్ గార్మెంట్ టెక్నీషియన్(సీజీటీ) ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్ టెక్నీషియన్ కోర్సులు ఉన్నాయి.

ఒక్కో కోర్సులో 40సీట్లు, ఎంఎల్‌టీలో మాత్రం 30 సీట్లు అందుబాటులో ఉన్నాయి. ప్రతీ యేటా కళాశాలకు చెందిన ఒకేషనల్ కోర్సు విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధిస్తూ జిల్లాలో టాపర్లుగా నిలుస్తున్నారు. పదవ తరగతిలో సాధించిన మార్కుల మెరిట్ ఆధారంగా సీట్లు కేటాయిస్తారు. ఒకేషనల్ కోర్సు విద్యార్థులకు నవంబర్, డిసెంబర్ నెలల్లో 40రోజుల పాటు జాబ్ బేస్డ్ ట్రెనింగ్ ఇస్తున్నారు. అదేవిధంగా వృత్తి విద్యాకోర్సులు పూర్తయిన విద్యార్థులు డిగ్రీ కోర్సుల్లో చేరే అవకాశం ఉన్నది.

జూన్ 30 వరకు అడ్మిషన్లు

ఒకేషనల్ కోర్సుల్లో చేరడానికి పదవ తరగతి ఉతీర్ణులై ఉండాలి. పదవ తరగతి పరీక్షల్లో వచ్చిన మార్కుల మెరిట్ ఆధారంగా సీట్లు లభిస్తాయి. మొదటి దశ అడ్మిషన్లకు దరఖాస్తు చేసుకోవడానికి జూన్ 30 వరకు గడువు ఉంది. మొదటి దశ అడ్మిషన్ల ప్రక్రియ ముగిసిన తరువాత ఖాళీగా ఉన్నటువంటి సీట్లకు తిరిగి దరఖాస్తులను స్వీకరించనున్నారు.


ట్రెనింగ్‌లో భాగంగా ల్యాబ్‌లో పరీక్షలు చేస్తున్న ఎంఎల్‌టీ విద్యార్థులు(ఫైల్)

సద్వినియోగం చేసుకోవాలి



కళాశాలలో వృత్తి విద్యా కోర్సులు అభ్యసించిన విద్యార్థులు వివిధ సంస్థలలో ఉద్యోగాలు సాధించారు. కొంత మంది సొంతంగా ఉపాధి కల్పించుకున్నారు. కళాశాలలో అందుబాటులో ఉన్న వృత్తి విద్యాకోర్సులను గ్రామీణ ప్రాంత విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి.

– బి.సంజీవ కళాశాల ప్రిన్సిపాల్

శిక్షణ తరగతులను జయప్రదం చేయాలి

చౌటుప్పల్ : ఈ నెల 15, 16తేదీల్లో భువనగిరిలో నిర్వహించనున్న సీపీఎం శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ.జహంగీర్ అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో పార్టీ నాయకులు ఆకుల ధర్మయ్య, ఎండీ.పాష, బండారు నర్సింహ, రామేశ్వరి, అరుణ్‌కుమార్, బాలరాజు, దాసు, కరుణాకర్, శ్రీను,రమేష్, స్వామి, ఈదయ్య, రాములు, కృష్ణ, జాని, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : ఈ నెల 15, 16వ తేదీల్లో భువనగిరిలో నిర్వహించనున్న సీపీఎం రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని సీపీఎం రాష్ట్రకమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. శిక్షణ తరగతులకు రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఎస్. వీరయ్య, పోతినేని సుదర్శన్, బండారు రవికుమార్, మిరియం వెంకటేశ్వర్లు హాజరవుతున్నారని తెలిపా రు. ఈ సమావేశంలో మండల, పట్టణ కార్యదర్శులు పగిళ్ల లింగారెడ్డి, కోడె బాల్‌నర్సింహ, రాంచంద్రారెడ్డి, మంచాల మధు, నెల్లికంటి జంగయ్య, కృష్ణారెడ్డి, బిక్షపతి, కృష్ణారెడ్డి, రాంరెడ్డి, కమలమ్మ పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే రాక

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించనున్న బడి బాట కార్యక్రమంలో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ పాల్గొంటారని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు తీపిరెడ్డి గోపాల్‌రెడ్డి మంగళవారం తెలిపారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు హాజరు కావాలని కోరారు.

యాదగిరిగుట్ట రూరల్ (ఆలేరు రూరల్) : ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించనున్న బడి బాట కార్యక్రమానికి ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య రానున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్యామసుందరి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

పోస్టర్ ఆవిష్కరణ


పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

వలిగొండ : ఈ నెల 15న హైదరాబాద్‌లో బీసీ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన మహాధర్నాకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను మంగళవారం బీసీ జనసభ రాష్ట్ర అధ్యక్షుడు రాజారాం యాదవ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వీరేష్ యాదవ్, లక్ష్మీ నారాయణ గౌడ్, పాండు యాదవ్ , కృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి

బీబీనగర్: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. మండలానికి చెందిన పలువురికి మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను మంగళవారం ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ కుటుంబ పాలనను సాగించి సంక్షేమ పథకాల పేరుతో అవినీతికి పాల్పడి కోట్లు దండుకుందన్నారు. కాంగ్రెస్ పాలనలో అవినీతికి తావు లేకుండా ప్రతి పేదవాడికి, అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలను అందజేసేలా సీఎం రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నాడన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తప్పకుండా అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుధాకర్‌గౌడ్, జడ్పీటీసీ ప్రణీతాపింగళ్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, తహసీల్దార్ శ్రీధర్, ఎంపీటీసీలు రామాంజనేయులు, నరేందర్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి

భువనగిరిటౌన్ : భువనగిరి మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. పట్టణం కేంద్రంలో రూ. 24 లక్షలతో చేపట్టిన మురికి కాల్వ పనులు, రూ. 28.80 కోట్లతో చేపట్టిన వాటర్‌ట్యాంకు నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. అనంతరం వివిధ వార్డులలో పర్యటించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. డబుల్ బెడ్‌రూం ఇళ్ల కాలనీల్లో వసతులు కల్పించాలని కోరుతూ పలువురు కాలనీవాసులు ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. బక్రీద్ పండుగ సందర్భంగా ఈద్గాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని కోరుతూ ముస్లిం మైనార్టీ సంఘాల ప్రతినిధులు వినతి పత్రం అందజేశారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, పట్టణ శాఖ అధ్యక్షులు కూర వెంకటేష్, కౌన్సిలర్ పోత్నాక్ ప్రమోద్ కుమార్, ఈరపాక నరసింహ, తంగళ్ళపల్లి రవికుమార్, సల్లావుద్దీన్, అవైస్ చిస్తీ తదితరులు ఉన్నారు.


బీబీనగర్ : చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలి

చౌటుప్పల్ : ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని నేలపట్ల ఎంపీటీసీ తడక పారిజాత మోహన్ అన్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో ఆమె మాట్లాడారు. ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని రకాల వసతులు ఉన్నాయన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చౌట వేణుగోపాల్, ప్రాథమిక, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు గిరిధర్, వెంకట్‌రెడ్డి, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ సుమలత పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలి

రామన్నపేట : ప్రభుత్వ పాఠశాల్లో విద్యార్థులను చేర్పించాలని తహసీల్దార్ లాల్‌బహదూర్ అన్నారు. మంగళవారం మండలవ్యాప్తంగా బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామసభలను నిర్వహించి ప్రభుత్వ పాఠశాలల ప్రత్యేకతను, విద్యార్థులకు కల్పిస్తున్న వసతులను వివరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు బడుగు రమేష్, మడూరి జ్యోతీ మండలనోడల్ అధికారి గవ్వా జ్యోతి, ఉపాధ్యాయులు అమ్మ ఆదర్శ కమిటీల చైర్మన్లు పాల్గొన్నారు.


రామన్నపేట : బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న తహసీల్దార్, ఉపాధ్యాయులు

ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

గుండాల : ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని ప్రధానోపాధ్యాయుడు శ్రీరంగం నర్సయ్య అన్నారు. మంగళవారం మండలంలోని బండకొత్తపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు కల్పిస్తున్న అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ సోమలక్ష్మి, వీఓఏ సువర్ణ, ఉపాధ్యాయులు డప్పు భిక్షమయ్య, శ్రీధర్, ఉషశ్రీ తదితరులు పాల్గొన్నారు.


వలిగొండ : సమావేశంలో మాట్లాడుతున్న ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి

వలిగొండ : మండల పరిధిలోని టేకులసోమారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం గ్రామ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమాదేవి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య లభిస్తుందన్నారు. అనంతరం పాఠశాలలోని విద్య ప్రగతి, అమ్మ ఆదర్శ కమిటీల ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి పనులను చర్చించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ చేగూరి పద్మ, సాయి తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ అభివృద్ధే కస్తూరి ఫౌండేషన్ లక్ష్యం


కస్తూరి ఫౌండేషన్ సహకారంతో నిర్మించిన అంగన్‌వాడీ భవనాన్ని ప్రారంభిస్తున్న శ్రీచరణ్

సంస్థాన్ నారాయణపురం: విద్యాభివృద్దే కస్తూరి ఫౌండేషన్ లక్ష్యమని ఫౌండేషన్ చైర్మన్ శ్రీచరణ్ అన్నారు. మండలంలోని లచ్చమ్మగూడెంలో కస్తూరి ఫౌండేషన్ సహకారంతో రూ.4లక్షల 80 వేలతో నూతనంగా నిర్మించిన అంగన్‌వాడీ భవనాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. అంగన్‌వాడీ కేంద్రానికి ఆట వస్తువులు, గ్యాస్ స్టవ్, కుక్కర్, చైర్లు అందజేశారు కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అలివేలు, శ్రీలత, నిరూప, సాగర్ల లింగయ్య, జగన్, జక్కలి రాజు, ముత్తయ్య, జక్కలి విక్రమ్, బోనగిరి దేవేందర్, మహేష్, నవీన్‌రెడ్డి, రామకృష్ణ, నరేందర్‌రెడ్డి, జహంగీర్, కార్తీక్ పాల్గొన్నారు.

ఘనంగా శ్రీచరణ్ జన్మదిన వేడుకలు

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలో కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ కస్తూరి శ్రీచరణ్ జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు సన్మానించారు. కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో సభ్యులు, అభిమానులు వీరమల్ల కార్తీక్, కోతులపురం మాజీ సర్పంచ్ పోట్ల సత్యం, గంగపురం సాయి ,కొప్పు రామకృష్ణ, సూరపల్లి శివాజీ, నరేందర్ రెడ్డి , రాచకొండ రమేష్, సిలివేరు సైదులు, బైకాని నరేందర్, గిరి, శ్రీను, శ్రీకాంత్, నవీన్, కొత్త భాను, పవన్, వేణు, ప్రదీప్, పవన్, మధు, నవీన్‌రెడ్డి, మహేష్, రామకృష పాల్గొన్నారు.

ఫొటోగ్రాఫర్‌పై దాడి చేసిన నిందితులను శిక్షించాలి


భూదాన్‌పోచంపల్లి : నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలుపుతున్న ఫొటో, వీడియో గ్రాఫర్లు

యాదగిరిగుట్ట: మునుగోడు నియోజకవర్గంలోని సంస్థాన్ నారాయణపురం మండలానికి చెందిన ఫొటోగ్రాఫర్ పులిమోని లింగస్వామి పై దాడిని నిరసిస్తూ యాదగిరిగుట్ట పట్టణంలోని ఫొటో, వీడియో అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో బతిని మహేష్, కంధోజు రవికిరణ్ చారి, నరేష్, కుమారస్వామి, నర్సింహచారి, సత్యం, శ్రీను, సంతోష్, శివ, రాజు, సాయి పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : సంస్థాన్‌నారాయణపురం మండలం పుట్టపాక గ్రామానికి చెందిన ఫొటోగ్రాఫర్ పులమోని లింగస్వామిపై జరిగిన దాడికి నిరసనగా మంగళవారం పట్టణ కేంద్రంలోని ఆచార్య కొండా లక్ష్మణ్‌బాపూజీ విగ్రహం ఎదుట మండల ఫొటో అండ్ వీడియోగ్రాఫర్స్ అసోయేషియన్ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో అసోషియేషన్ మండల అధ్యక్షుడు దోర్నాల గణేశ్, భోగ చంద్రశేఖర్, మక్తాల కృష్ణ, ఎత శ్రవన్, కేమ విష్ణుమూర్తి, వెంకటాచారి, శేఖర్, దొడ్డమోని వంశీధర్, చెక్క మల్లేష్, దోర్నాల నందు, కృష్ణానందం, బాల్‌లింగం పాల్గొన్నారు.

మోటకొండూర్: సంస్థాన్ నారాయణపురం మండలంలో ఫొటోగ్రాఫర్ పులిమోని లింగస్వామిపై జరిగిన దాడిని నిరసిస్తూ మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఫొటోగ్రాఫర్లు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో లోడె చంద్రశేఖర్‌గౌడ్, తిరుమల్, విక్రమ్ , అద్దమడుగు నాగరాజు, భూమండ్ల శివకుమార్, బొజ్జ శంకర్, మానెగల్ల శశి పాల్గొన్నారు.

చౌటుప్పల్ : సంస్థాన నారాయణపురంలో ఫొటోగ్రాఫర్ లింగస్వామిపై జరిగిన దాడిని నిరసిస్తూ ఫోటోగ్రాఫర్ల సంఘం మండల అధ్యక్షుడు తొర్పునూరి సాయిలు ఆధ్వర్యంలో మంగళవారం పట్టణ కేంద్రంలో నల్లబ్యాడ్జీలు ధరించి ఫొటోగ్రాఫర్లు నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మెట్టు రామచంద్రారెడ్డి, విశ్వనాధుల చంద్రశేఖర్, చింతల గణేష్, కాంటంరాజు, రుషి, రాఘవేంద్ర, ప్రవీణ్, కందగట్ల కృష్ణ, బలరాం, శంకర్, మలిగె రవి, మధు, సుజిక్, మాధవాచారి, నాని, రాజు పాల్గొన్నారు.

మోత్కూరు : సంస్థాన్ నారాయణపురం మండలంల ఫొటోగ్రాఫర్ పులిమినేని లింగస్వామిపై జరిగిన దాడిని ఖండిస్తూ మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఫొటో, వీడియోగ్రాఫర్ల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గుండు శ్రీనివాస్, గొడిశాల రమేష్, కోమటి జనార్దన్, వేణు, కూరెళ్ల విష్ణు, ఎడ్ల ప్రవీణ్, కూరెళ్ల రాజశేఖర్, మహేష్, ప్రశాంత్, షాకీర్, శేఖరాచారి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

మెతుకు రాములుకు నివాళి

మోత్కూరు : మండలంలోని పాటిమట్ల గ్రామానికి చెందిన సీపీఎం సీనియర్ నాయకుడు మెతుకు రాములు అనారోగ్యంతో మంగళవారం మృతి చెందాడు. ఆయన మృతదేహంపై ఆ పార్టీ నాయకులుఎర్ర జెండా కప్పి నివాళులర్పించారు. మృతుడి కుటుంబానికి సీపీఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో రూ.5 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బొల్లు యాదగిరి, గుండు వెంకటనర్సు, కనకయ్య, యాదయ్య, మెతుకు సాయిలు, సోమయ్య, బండి రవి, దొండ నాగరాజు, అంజయ్య పాల్గొన్నారు.

గొర్రెల పంపిణీ పథకంలో నగదు బదిలీ చేయాలని వినతి

భువనగిరిటౌన్ : గొర్రెల పంపిణీ పథకంలో నగదు బదిలీ చేయాలని గొర్రెల మేకల పెంపకందారుల సంఘం జిల్లా కార్యదర్శి మద్దెపురం రాజు ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం జిల్లా పరిషత్ కార్యాలయ ఆవరణలో జీఎంపీఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు దయ్యాల నర్సింహ, ఉపాధ్యక్షులు బుడమ శ్రీశైలం, సత్యనారాయణ, జెట్ట చిరంజీవులు, శ్రీనివాస్, జహంగీర్, తెల్జూరి మల్లేష్, రాజలింగం,యాదగిరి పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటాం


ఆత్మకూరు(ఎం) : ఎరువుల దుకాణంలో తనిఖీలు చేస్తున్న అధికారులు

ఆత్మకూరు(ఎం): రైతులు లైసెన్స్ ఉన్న డీలర్ల వద్దే విత్తనాలు కొనాలని ఇంటర్నల్ విత్తన బృందం అధికారి పద్మావతి అన్నారు. మంగళవారం మండలం కేంద్రంలోని మన గ్రోమోర్, నరేష్ అగ్రిమాల్, శివసాయి ఫెర్టిలైజర్ దుకాణాల్లో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వరి, పత్తి, కంది, పెసర విత్తనాల స్టాక్ రిజిస్టర్‌లను రిశీలించారు. లూజ్ పత్తి విత్తనాలను అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విత్తనాలు కొనుగోలు చేసిన రైతులకు తప్పనిసరిగా రశీదులు ఇవ్వాలన్నారు. ఆమె వెంట ఏఓ సుజాత, తుర్కపల్లి ఏఓ దుర్గేశ్వరి, ఏఎస్ఐ జాఫర్ ఉన్నారు.


అడ్డగూడూరు : ఎరువుల దుకాణంలో తనిఖీలు చేస్తున్న వ్యవసాయ అధికారులు

రైతులకు తప్పనిసరిగా రశీదు ఇవ్వాలి

అడ్డగూడూరు : విత్తనాలను కొనుగోలు చేసిన రైతులకు తప్పనిసరిగా రశీదు ఇవ్వాలని ఏడీఏ పద్మావతి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో పలు ఎరువుల దుకాణంలో ఏడీఏ పద్మావతి ఇంటర్నల్ స్క్వాడ్ బృందంతో కలిసి తనిఖీలు నిర్వహించారు. ఎరువుల దుకాణాల యజమానులు నాణ్యమైన విత్తనాలు విక్రయించాలన్నారు. రికార్డులో ఎరువు,విత్తనాలకు టాపరింగ్ లాట్‌నంబర్లు , డేట్, విత్తనాల స్టాక్ లను నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఏఓ దుర్గేశ్వరి, ఏఓ అరుణకుమారి, ఏఎస్ఐ జాఫర్ పాల్గొన్నారు.

ఇంటి కరెంటు బిల్లు రూ. 6,72,642

ఆత్మకూరు(ఎం): మండలంలోని రహీంఖాన్‌పేటకు చెందిన డి. పరుశరా ములు ఇంటి కరెంట్ బి ల్లు చూస్తే ఎవ్వరికైనా షా క్ కొట్టాల్సిందే. ఒక నెల ఇంటి బిల్లు రూ. 6,72,642లు వచ్చింది. పరుశరాములు ఇంటి విద్యుత్ సర్వీస్ నంబర్ (4620700570) పై ప్రతి నెల గృహజ్యోతి పథకం కింద జీరో బిల్లు వస్తుంది. కానీ సోమవారం విద్యుత్ సిబ్బంది పరుశరాములు ఇంటి విద్యుత్ సర్వీస్ నంబర్ రీడింగ్ తీయగా బిల్లు రూ. 6,72,642లుగా వచ్చింది. 540927 యూనిట్ల విద్యుత్ వాడినట్లుగా బిల్లులో చూపిస్తుంది. జీరో బిల్లు వచ్చే విద్యుత్ మీటర్‌పై ఒక్క సారిగా రూ. 6,72,642లు రావడమేంటని పరశరాములు ట్రాన్స్‌కో సిబ్బందిని ప్రశ్నించారు. ఈ విషయమై ఏఈ ప్రభాకరరెడ్డిని వివరణ కోరగా రీడింగ్ తీస్తున్న సమయంలో హైఓల్టేజీ వచ్చినట్లయితే రీడింగ్ జంప్ అయి పెద్ద మొత్తం బిల్లు వచ్చే అవకాశం ఉంటుందని టెక్నికల్ సమస్యల వల్ల ఇలా వస్తుంటుందని తెలిపారు.

చర్య తీసుకోవాలని వినతి

బొమ్మలరామారం(తుర్కపల్లి) : తుర్కపల్లి మండలంలోని గోపాల్ పూర్ గ్రామంలోని 227 సర్వే నంబర్‌లో గల శ్మశాన వాటిక స్థలాన్ని కబ్జా చేసిన వారిపై చర్య తీసుకోవాలని కోరుతూ సీపీఐ మండల కార్యదర్శి సిల్వేరు దుర్గయ్య మంగళవారం డిప్యూటీ తహసీల్దార్ కల్పనకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో దాసారం స్వామి, కనకయ్య, మల్లెబోయిన రాజు, కూర యాదగిరి, కర్ణాకర్, చంద్రయ్య, అంబదాసు పాల్గొన్నారు.

హామీలు అమలు చేయాలి

బొమ్మలరామారం : ఎన్నికల హామీలను అమలు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి ర్యాకల శ్రీశైలం డిమాండ్ చేశారు. మండలంలోని మర్యాల గ్రామంలో మంగళవారం జరిగిన గ్రామ కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు వెంకటేష్, నరేష్, రమేష్, మధు, దేవేందర్, బాలకృష్ణ పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికులకు రూ.10వేల వేతనం ఇవ్వాలి


వినతిపత్రం అందజేస్తున్న ఏఐటీయూసీ నాయకులు, మధ్యాహ్న భోజన కార్మికులు

భువనగిరిటౌన్ : రాష్ట్రప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకం కార్మి కులకు నెలకు రూ.10వేలు వేతనం ఇవ్వాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎం డీ ఇమ్రాన్ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కలెక్టరేట్ లో ఏ. ఓ జగన్ వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యుడు సామల శోభన్ బాబు, మధ్యాహ్న భోజనం పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు వసంత, ముంతాజ్ బేగం, సంధ్య, నిర్మల, లక్ష్మి, అనసూర్య, వాణి, అండాలు, కృష్ణవేణి, సుగుణ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని ఇంద్రియాల గ్రామానికి చెందిన మొగిలిపాక యశోద ఇటీవల మృతి చెందింది. మాజీ సర్పంచ్ బండి కృష్ణగౌడ్ మంగళవారం మృతురాలి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులకు రూ. 5వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మొగిలిపాక యాదగిరి, మాజీ ఎంపీటీసీ మొగిలిపాక సంతోష్, మొగిలిపాక గోపాల్, యాదగిరి, సత్తయ్య, కందాల కృష్ణ, పరమేశ్, రమేశ్, ప్రభాకర్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు : మోత్కూరు మున్సిపాలిటీ గడిబజార్‌కు చెందిన నిలిగొండ రేణుక అనారోగ్యంతో బాధపడుతుంది. వైద్య ఖర్చుల నిమిత్తం యువరాజ్ యూత్ సభ్యులు రూ.11 వేలు సమకూర్చి మంగళవారం రేణుక తల్లిదండ్రులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ గౌరవ అధ్యక్షులు జంగ నర్సయ్య, అధ్యక్షులు కాశమేని మహేందర్, ప్రతినిధులు పురుగుల రమేష్, కోమటి మత్స్యగిరి, జంగ సతీష్ పాల్గొన్నారు.

గుండాల : మండల కేంద్రానికి చెందిన కోడూరు మల్లేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. మంగళవారం మృతుడి కుటుంబానికి 1998-99బ్యాచ్ పూర్వ విద్యార్థులు రూ.15 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో యుగేందర్, భాస్కర్, మహేష్, రమేష్ పలువురు పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాలల్లోనే నాణ్యమైన విద్య

మోత్కూరు : ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవితాలక్ష్మీనర్సింహా రెడ్డి అన్నారు. మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో మంగళవారం కళాశాల లెక్చరర్లు నిర్వహిస్తున్న ఇంటింటి ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రభా జస్టిస్, రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్ జి.లక్ష్మీనర్సింహ్మారెడ్డి, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

బీబీనగర్‌లో భారీ వర్షం

బీబీనగర్: మండల కేంద్రంలోని మంగళవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. దీంతో రోడ్లన్నీ జలమయంగా మారాయి. ఎంపీడీఓ కార్యాలయ, రహదారి బంగ్లా ఆవరణలు వర్షపు నీటితో నిండిపోయాయి. రహదారులన్నీ జలమయం కావడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు.


వర్షపు నీటితో నిండిపోయిన ఎంపీడీఓ కార్యాలయం

తొలగిన ముసుగు


ముసుగు తొలగిస్తున్న మున్సిపల్ సిబ్బంది

సాక్షి ఎఫెక్ట్..

భూదాన్‌పోచంపల్లి : ఎన్నికల కోడ్ ముగిసిన పట్టణ కేంద్రంలో రాజకీయ నాయకుల విగ్రహాలు, శిలాఫలకాలపై ఉన్న ముసుగులు తొలగించకపోవడంపై మంగళవారం సాక్షి ది నపత్రికలో మంగళవారం ‘కోడ్ ముగిసినా ..తొలగని ముసుగు’అనే శీర్షికన ప్రచురితమై న కథనానికి మున్సిపల్ అధికారులు స్పందించారు. పట్టణ కేంద్రంలో విగ్రహాలకు, శి లా ఫలకాలకు వేసిన ముసుగులు తొలగించారు.

క్లుప్తంగా

నేడు పీఏసీఎస్ సర్వసభ్య సమావేశం

చౌటుప్పల్ : ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం సర్వసభ్య సమావేశం బుధవారం నిర్వహించనున్నట్లు సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి సభ్యులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

అట్రాసిటి కేసుపై విచారణ

గుండాల : మండలంలో ఇటీవల నమోదైన అట్రాసిటి కేసుపై యాదగిరిగుట్ట ఏసీపీ రమేష్‌కుమార్ విచారణ చేపట్టారు. మండలంలోని పెద్దపడిశాల గ్రామానికి చెందిన మల్లెబోయిన రమేష్, నర్సయ్య, బాలయ్య, సోమ య్య, పవన్, పరశురాములు కులం పేరుతో దూషించా రని అల్లె మల్లేష్ ఫిర్యాదు మేరకు అట్రాసిటి కేసు నమోదు చేశారు. కాగా మంగళవారం ఏసీపీ రమేష్‌కుమార్ గ్రామంలో బహిరంగ విచారణ చేపట్టారు. దరఖాస్తు దారులు అల్లె మల్లేష్‌తో పాటు కుటుంబ సభ్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఎస్ఐ యాకన్న ఉన్నారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం

యాదగిరిగుట్ట రూరల్(ఆలేరు రూరల్) : ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డు పరిధిలోని శ్రీరామ్ నగర్‌లో రూ.5లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులు, అండర్ గ్రౌండ్ డ్రైయినేజీ నిర్మాణ పనులను మంగళవారం మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ డైరెక్టర్ పత్తి వెంకటేష్, శివమల్లు, ఉప్పలయ్య, రాజు, రఘు, కృష్ణ పాల్గొన్నారు.

పాఠ్య పుస్తకాలు అందజేత

గుండాల : ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అందజేయనున్న పాఠ్య పుస్తకాలను మంగళవారం మండల వనరుల కేంద్రంలో సీఆర్‌పీ లింగయ్య వివిధ పాఠశాలల ఉపాధ్యాయులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గంధం చంద్రకళ, శ్రీరంగం నర్సయ్య, దార శ్రీనివాసులు, పరశురాములు, మల్లేష్, బసవలింగం, నరేష్ పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

భువనగిరి రూరల్ : మండలంలోని కూనూరు గ్రామంలోని రేణుక ఎల్లమ్మ ట్రాక్టర్ యూనియన్ కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నుచ్చు పోశయ్య, ఉపాధ్యక్షుడిగా ముద్దంగుల రాజు, ప్రధాన కార్యదర్శిగా దొమ్మాటి నర్సింహ, కోశాధికారి నుచ్చు రాములు, సలహాదారులుగా లక్ష్మయ్య, బుషిగంపల ఉప్పలయ్య, పాశం మహేష్, సభ్యులుగా వెంకటేశ్, పాలడుగు మల్లేశ్, బుగ్గ రమేష్, స్వామి, కానురు మదు, కుమార్, మహేష్, రవి, అనిల్ ఎన్నికయ్యారు.

నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన

గుండాల: మహబూబాద్ జిల్లా తొర్రూర్ మండలంలో వ్యవసాయ విస్తరణ అధికారులను సస్పెండ్ చేయడాన్ని ఖండిస్తూ మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద ఏఈఓలు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. నిరసన తెలిపిన వారిలో ఏఈఓలు క్రాంతి, రామ్‌సింగ్, నాగార్జున, శ్వేత ఉన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

భువనగిరి రూరల్ : మండలంలోని అనాజీపురం, రెడ్డినాయక్ తండాలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎంపీటీసీల సంఘం జిల్లా అధ్యక్షురాలు గునుగుంట్ల కల్పన శ్రీనివాస్ గౌడ్ మంగళవారం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో బొల్లెపల్లి అశోక్, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

వాటర్ ట్యాంక్ కూల్చిన వారిపై చర్య తీసుకోవాలి

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని 11వ వార్డు పరిధిలో అన్నెపువాడలో గల ప్రభుత్వ బోరు, వాటర్ ట్యాంకును తొలగించిన వారిపై చర్య తీసుకోవాలని కోరుతూ మంగళవారం మున్సిపల్ కమిషనర్ సి.శ్రీకాంత్‌కు ఆ కాలనీవాసులు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు అన్నెపు నర్సింహ్మ, అన్నెపు యాకు, అన్నెపు సతీష్, అన్నెపు బాలస్వామి, అండాలు, పద్మ, ఆగమ్మ, మంజూల, బోయిని జయమ్మ, మంగ తదితరులున్నారు.

తండ్రికి తలకొరివి పెట్టిన కూతురు


తండ్రికి తలకొరివి పెడుతున్న భాగ్య

రామన్నపేట : గుండెపోటు మృతి చెందిన తండ్రికి కూతురు తలకొరివి పెట్టి కన్న రుణాన్ని తీర్చుకుంది. ఈ ఘటన మండలంలోని బోగారం గ్రామంలో సోమవారం జరిగింది. గ్రామానికి చెందిన బీజేపీ నాయకుడు కూనూరు సుదర్శన్ గుండెపోటుతో మృతి చెందాడు. సుదర్శన్‌కు కుమారులు లేకపోవడంతో కుమార్తె భాగ్య తండ్రికి అంతిమ యాత్ర నిర్వహించి, దహన సంస్కారాలను చేసింది. ఈ ఘటన అక్కడున్న వారికి కంటతడి పెట్టించింది.

విద్యుదాఘాతంతో పాడి గేదె మృతి

ఆత్మకూరు(ఎం): విద్యుదాఘాతంతో పాడి గేదె మృతి చెందిన సంఘటన మండలంలోని కప్రాయపల్లిలో మంగళవారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన రైతు బండ సాయి బాబుకు చెందిన పాడిగేదెను మేపుతుండగా సమీపంలో తెగిపడి ఉన్న విద్యుత్ వైర్‌కు గేదె తగిలి అక్కడికక్కడే మృతి చెందింది.